


మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-ఆసిఫాబాద్-మంచిర్యాల
గురువారం | 15 | అక్టోబర్ | 2026 | పేజీలు 11 | www.manamepaper.com


# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**రైతులకు శాస్త్రీయ సూచనలు, సలహాలు అందించాలి**

**పంటలు ఎండి పోకుండా విద్యుత్ సరఫరా చేయాలి**

**జగిత్యాల జిల్లాలో వ్యవసాయ శాఖ ఆత్మ (అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) సౌజన్యంతో నిర్వహించిన కిసాన్ మేళా 2026 కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు.**

**రాయికల్, అక్టోబర్ 14(మనం న్యూస్) :** ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రైతులకు అందించాల్సిన సహాయ సహకారాల పై వారు వివరించారు. కిసాన్ మేళా ద్వారా రైతులకు వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యామ్నాయ పంటల సాగు విధానాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, వ్యవసాయాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య, ఎడిఆర్ వెంకట్ రెడ్డి,సర్పంచ్ శంకర్,జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఎఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, ఎంఆర్ఓ హకీమ్,వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.






# పేదల సొంతింటి కల సాకారం కొరకే ఇందిరమ్మ ఇళ్ల పథకం

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**రాయికల్, అక్టోబర్ 14 (మనం న్యూస్) :** పేదల సొంతింటి కల సాకారం కొరకే ఇందిరమ్మ ఇళ్ల పథకంను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది అని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం రాయికల్ మండలంలోని కట్కాపూర్, అలియా నాయక్ తండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరై లబ్ధిదారులకు చీరలను కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

- మిగతా 2వ పేజీలో..














## ధాన్యం కొనుగోళ్లు సజావుగా చేయాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల, అక్టోబర్ 14 (మనం ప్రతినిధి) :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులు, పీఏసీఎస్ సెక్రటరీలు, ఐకేపీ, మెప్మా కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయ శాఖ అధికారులు, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లతో బుధవారం..

- మిగతా 2లో..

# నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమ్మెకు ఎంసిపిఐయూ మద్దతు




బెల్లంపల్లి, అక్టోబర్ 14, (మనం న్యూస్ ) : నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన సమ్మెకు ఎంసిపిఐయూ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యంలో అహర్నిశలు శ్రమిస్తూ, అత్యల్ప వేతనంతో విధి నిర్వహణ చేస్తున్న సిబ్బంది పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం సరికాదని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలు అందించిన హెల్త్ మిషన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని అన్నారు. ప్రజా ఆరోగ్య వ్యవస్థను నమ్ముకున్న పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలన్నా, వైద్య సేవలు సజావుగా సాగాలన్నా, ప్రభుత్వం తన మొండి వైఖరిని విడాలని అన్నారు. ఎన్హెచ్ఎం ఉద్యోగులందరినీ తక్షణమే రెగ్యులరైజ్ చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత, ఈహెచ్ఎస్, ఈఎస్ఐ, ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీనే ఉద్యోగులందరి ఖాతాలో వేతనాలు జమ చేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు, మహిళా సిబ్బందికి ప్రభుత్వం నిబంధన ప్రకారం 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. ఉద్యోగి మరణించితే 20 లక్షల ఎక్స్గ్రేషియా తో పాటు వారి కుటుంబంలో ఒకరికి వారి హోదాకు తగిన విధంగా ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఎన్హెచ్ఎం ఉద్యోగులకు ఎంసిపిఐయూ అండగా ఉంటుందని, అవసరమైతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడానికి వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, సంబోజుల రాజేష్, నిఖిల్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కాల్వశ్రీరాంపూర్ మల్లయ్య కుంట బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మ విగ్రహ ఏర్పాటు

మనం న్యూస్ కాల్వశ్రీరాంపూర్ అక్టోబర్ 11 : కాల్వశ్రీరాంపూర్ గ్రామంలోని మల్లయ్య కుంట వద్ద గల బతుకమ్మ ఘాట్‌లో బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ విగ్రహానికి మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ దాతగా ముందుకొచ్చారు. సర్పంచ్ బంగారి రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, కాంట్రాక్టర్ నక్కల రవి, జనగామ అన్వేష్ ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటు, పునాది నిర్మాణ పనులు శరవేగంగా చేపడుతున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధిస్తూ, మహిళల ఐక్యతను చాటే గొప్ప పండుగ. తెలంగాణ సాంస్కృతిక గుర్తింపులో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉంది. బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాటు చేస్తున్న ఈ విగ్రహం గ్రామంలో పండుగ సాంస్కృతిక ప్రాధాన్యతను ప్రతిబింబించే శాశ్వత గుర్తుగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు. త్వరలోనే విగ్రహ ఏర్పాటు పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు సర్పంచ్ తెలిపారు




# పేదల సొంతింటి కల సాకారం కొరకే ఇందిరమ్మ ఇళ్ల పథకం

మొదటి పేజీ తరువాయి

అనంతరం కట్కాపూర్, ఆలూరు గ్రామాల్లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలు సొంతింటి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వారి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి మొదటి విడతలో 3,300 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. మొదటి విడతలో సామాజిక న్యాయానికి ప్రాధాన్యమిస్తూ అన్ని వర్గాలకు ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 1,189, బీసీలకు 1,674, అగ్రవర్ణ పేదలకు 78, మైనార్టీలకు 219 ఇళ్లు మంజూరైనట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తోందని అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో అర్హులైన నిరుపేదలను గుర్తించి, వారికి ఇళ్లు మంజూరయ్యేలా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**ఎమ్మెల్యే పరామర్శ**

అల్లీపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ తంగెళ్ల రమేష్ తల్లి తంగెళ్ల లక్ష్మీదేవి మృతి చెందడంతో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ బుధవారం కిష్టంపేట గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, రాయికల్ మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు సజావుగా చేయాలి

మొదటి పేజీ తరువాయి





సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటాలుకు రూ. 2,461, సాధారణ రకానికి రూ. 2,441గా మద్దతు ధర ఉందని వెల్లడించారు. బీపీటీ 5204, ఆర్ ఎన్ ఆర్ 15408, హెచ్ ఎం టీ సోన, జై శ్రీరామ్, కే ఎన్ ఎం 1638, కే ఎన్ ఎం 7715, డబ్ల్యూ జీ ఎల్ 44 సన్నవడ్ల రకాలకు ప్రభుత్వం క్వింటాలుకు అదనంగా రూ. 500 ఇస్తుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో రేపటి నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు.రైతులకు టోకెన్లు ఇవ్వాలని, దాని ప్రకారంకొనుగోళ్లు చేయాలని సూచించారు. ఈ సారి ధాన్యం తరలించే అన్ని వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ఉంటుందని తెలిపారు. దీంతో వాహనాలు ఎక్కడ ఉన్నా తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోలు సజావుగా పూర్తి చేసేందుకు సహకరించిన ఆయా శాఖల అధికారులు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ సీజన్లో రైతులకు ఉత్తమ సేవలు అందించి.. కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపు నిచ్చారు.

ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ మేనేజర్ గోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



చిగురుమామిడి,అక్టోబర్ 14 (మనం న్యూస్) : చిగురుమామిడి మండలంలోనిఉల్లంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గుడిసెలు లేని తెలంగాణ' లక్ష్యంలో భాగంగా గ్రామానికి మంజూరైన ఆరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలువాల శంకర్ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు సొంత ఇల్లు సమకూరడం ఎంతో సంతోషకరమని, గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. మండలాధ్యక్షుడు అందే సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పార్టీ తరఫున కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు చిట్టుమల్ల రవీందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామ్మోహన్ చారి, గృహ నిర్మాణ శాఖ సహాయ ఇంజనీరు విజయ లక్ష్మి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్, ఉప సర్పంచ్ జితేందర్, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రజాక్షేత్రంలోనే ఉంటా. ప్రజా సమస్యలపై పోరాడతా!

**కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించా.**

**2028 ఎన్నికలే లక్ష్యంగా ప్రజలకు చేరువవుతా.**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రేణికుంట్ల ప్రవీణ్**




బెల్లంపల్లి, అక్టోబర్ 14 (మనం న్యూస్ ) : నేటి నుంచి నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేసిన అనుభవంతో, ప్రజలతో తనకున్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగుతానని వెల్లడించారు. 2028 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తన రాజకీయ ప్రస్థానం, గతంలో నిర్వహించిన బాధ్యతలు, భవిష్యత్తు కార్యాచరణ గురించి వివరించారు.

### తెలంగాణ ఉద్యమం నుంచి రాజకీయ ప్రస్థానం

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం ప్రారంభమైన నాటి నుంచి రాష్ట్ర ఏర్పాటు జరిగే వరకు తాను చురుకుగా పనిచేశానని ప్రవీణ్ తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, ఉద్యమ కార్యక్రమాలను ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్‌తో కలిసి ఉద్యమ సమయంలో పనిచేశానని, తన సేవలను గుర్తించిన కేసీఆర్ పలు బాధ్యతలు అప్పగించారని వివరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రజాసేవకు మరింత విస్తృతంగా అవకాశం లభించిందని అన్నారు. ఆ సమయంలో కేసీఆర్ తనను పిలిచి మంచి అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. చట్టసభల్లోకి వెళ్లే అవకాశం రాకపోయినా, ప్రజలకు సేవ చేసే బాధ్యతలను పార్టీ నాయకత్వం అప్పగించిందని తెలిపారు.

### గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

2017లో మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినట్లు ప్రవీణ్ వివరించారు. ఆ సమయంలో జిల్లాలో నిరుపయోగంగా ఉన్న గ్రంథాలయాలను పునఃప్రారంభించడంతో పాటు విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంతో పాటు జిల్లా కేంద్రం మంచిర్యాలలో ఏసీ గ్రంథాలయాలను ఏర్పాటు చేయడంలో తన వంతు కృషి చేశానన్నారు. జిల్లాలోని మండల కేంద్రాల్లోనూ గ్రంథాలయాలను అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు అవసరమైన శిక్షణ అందించేందుకు కృషి చేశామని, ఆ ప్రయత్నాల ద్వారా సుమారు 680 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బాటలు వేయాలన్న ఉద్దేశంతో పనిచేశానని చెప్పారు.

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా బాధ్యతలు

బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం 2023లో కేసీఆర్ తనకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా అవకాశం కల్పించారని ప్రవీణ్ తెలిపారు. ఆ బాధ్యతల్లో దళిత, గిరిజన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలిస్తూ, పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసుల పురోగతిని సమీక్షించి వాటి పరిష్కారానికి కృషి చేసినట్లు వివరించారు. అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా రాజ్యాంగబద్ధమైన వ్యవస్థల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించానని పేర్కొన్నారు.

### ప్రజా క్షేత్రంలోనే ఉంటూ పోరాటాలు

ప్రస్తుతం తన దృష్టి పూర్తిగా ప్రజల సమస్యలపైనే ఉంటుందని రేణికుంట్ల ప్రవీణ్ స్పష్టం చేశారు. రైతులు, నిరుద్యోగులు, పేదలు, దళితులు, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున పోరాడుతానన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు. ఉద్యమకారుల అనుభవాన్ని, ప్రజల ఆకాంక్షలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని చెప్పారు.

### 2028 ఎన్నికలే లక్ష్యంగా ప్రజలతో మమేకం

రాబోయే 2028 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రజలకు మరింత చేరువ కావడమే తన లక్ష్యమని ప్రవీణ్ పేర్కొన్నారు. రాజకీయాలు పదవులకే పరిమితం కాకుండా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యులై, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నదే తన ఉద్దేశమని తెలిపారు. గతంలో నిర్వహించిన బాధ్యతల అనుభవంతో ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు. కేసీఆర్ నాయకత్వంపై తనకు విశ్వాసం ఉందని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రజల మధ్య ఉంటూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రేణికుంట్ల ప్రవీణ్ వెల్లడించారు. ఇకపై తన రాజకీయ కార్యాచరణ ప్రజల మధ్య నుంచే కొనసాగుతుందని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

---

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



బెల్లంపల్లి, అక్టోబర్ 14, (మనం న్యూస్ ) : బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంభించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 443వ సారి చిన్నారి అరవింద్ చౌదరి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత మహేందర్ చౌదరి, జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, ప్రచార కార్యదర్శి డోలి సుకుమార్, కార్యవర్గ సభ్యులు ఎల్లల పోశం, నిచ్చకోల గురుస్వామి, రాపెల్లి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక

భీమిని అక్టోబర్ 14 మనం న్యూస్. భీమిని మండల కేంద్రంలోని రైతు వేదిక లో బుధవారం ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక ను నిర్వహించారు. 2025- 2026 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులపై,గ్రామపంచా యతీలలో ఆడిట్ బృందం తనిఖీ చేపట్టింది. 14 రోజులపాటు నిర్వహించిన ఆడిట్ బృందం పలు పనుల్లో జరిగిన అవకతవకలను జిల్లా అధికారుల ముందర నివేదికలు చదివి వినిపించారు.ఆయా గ్రామపంచాయతీలలో చేపట్టిన పనులకు గాను మెటీరియల్ రూ. 7,41, 536 కేటాయించినట్లు తెలిపారు. 12 గ్రామపంచాయతీ లలో నీటి కుంటలు, నర్సరీలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఇంకుడు గుంతల పనులు చేశారు. వీటికి సంబంధించిన ఎంబి లలో ఎంపీడీవో, ఏపీవో,సంతకాలు లేకుండానే ఎం బి లు రికార్డులు తయారు చేసినట్లు వెలుగులోకి వచ్చిందన్నారు. పని ప్రదేశాలలో ఆయా పనులకు సంబంధించిన నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయలేదన్నారు. గ్రామపంచాయతీలలో రిజిస్టర్లు నిర్వహణ సరిగా లేదని. గ్రామాలలో రోడ్లకు ఇరువైపులా నాటిన



మొక్కల సంరక్షణ చేపట్టకపోవడం తో మొక్కలు ఎండిపోయి ఉన్నాయన్నారు. 12 గ్రామపంచాయతీలలో సిబ్బంది అవకతవకలకు పాల్పడినట్లు ఆడిట్లో తేలిందన్నారు. సిబ్బందికి పెనాల్టీ కింద రూ.26 వేలు, రూ.40,613 రికవరీ విధించినట్లు అధికారులు వివరాలను వెల్లడించారు. అవినీతికి పాల్పడిన సిబ్బంది కి షో కాజ్ నోటీసులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కిషన్,ఏపీడి శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్, ఏపీవో సత్యప్రసాద్, అంబుడ్స్ మెన్ శివరాం, విజిలెన్స్ అధికారి కృష్ణవేణి, ఎస్ఆర్పి ఎం.రాజశేఖర్, డిఆర్పి ఏలు, సర్పంచులు, కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ ఆలయ ఈఓ బదిలీ



బెల్లంపల్లి, అక్టోబర్ 14, (మనం న్యూస్ ) : బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయ ఈఓ జి బాపురెడ్డి బదిలీ అయ్యారు. దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు కార్యనిర్వహణ అధికారిగా గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా నూతన ఈఓ వేణుగోపాల్ గుప్తా మాట్లాడుతూ ఆలయంలో భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తానని అన్నారు.

## బెల్లంపల్లి మార్కెట్ కమిటీ కార్యదర్శిగా రాజేశ్వర్



బెల్లంపల్లి, అక్టోబర్ 14, (మనం న్యూస్ ) : బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా కే రాజేశ్వర్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని తెలిపారు. నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన రాజేశ్వర్ ను సిబ్బంది పూల బోకేలతో స్వాగతం పలికారు.

## అల్లీపూర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం



రాయికల్, అక్టోబర్ 14 (మనం న్యూస్) : రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా గ్రామంలోని 5వ వార్డులో డ్రైనేజీకి సంబంధించిన ట్రెంచ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దొబ్బల లక్ష్మి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దొబ్బల వేణు తదితరులు పాల్గొన్నారు.

## బిపిఎంగా విధులు నిర్వహిస్తున్న గజానంద్ ఉరివేసుకొని ఆత్మహత్య

భీమిని. అక్టోబర్ 14 మనం న్యూస్ : భీమిని మండలం కర్జీబింపూర్ బ్రాంచ్ పోస్టాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న గజానంద్ (23) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం వెలుగు చూసింది. భీమిని ఎస్ఐ కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం బీపీఎంగా విధులు నిర్వహిస్తూ పోస్ట్ ఆఫీస్ డబ్బులను జల్సాల కోసం వాడుకొని అవి కట్టలేని పరిస్థితిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడని. మృతుని తండ్రి సాహేబ్రావ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ఈ మధ్య వివాహం అయిందని భార్య సంజీవని ఉందని ఎస్సై తెలిపారు

## బెల్లంపల్లి కల్వరి మైదానం ముస్తాబు

### నేడే 50 రోజుల ఉపవాస ప్రార్థనల ముగింపు సభ.

### మూడు లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం.

బెల్లంపల్లి, అక్టోబర్ 14, (మనం న్యూస్ ) : బొగ్గు గనుల పట్టణం బెల్లంపల్లి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్థానిక కల్వరి మైదానంలో గత 50 రోజులుగా కొనసాగుతున్న ఉపవాస ప్రార్థన మహోత్సవాలు గురువారం ముగియనున్నాయి. ముగింపు సభకు తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి సుమారు మూడు లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉండటంతో చర్చి నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఎల్ఈడీ స్క్రీన్లు, మంచినీరు, ఉచిత భోజన వసతి కల్పించారు. 1999లో అతికొద్ది మంది విశ్వాసులతో ప్రారంభమైన కల్వరి ప్రార్థనా పరిచర్య కాలక్రమేణా విస్తరించి లక్షలాది మందికి ఆధ్యాత్మిక ఓదార్పునిచ్చే కేంద్రంగా ఎదిగింది. 2012 నుంచి పాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 50 రోజుల ఉపవాస ప్రార్థనలు నేడు విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రధాన రహదారిలోని విశాలమైన కల్వరి మైదానంలో ప్రతి ఏటా నిర్వహించే ఈ ప్రార్థనలు భక్తుల్లో విశ్వాసాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తున్నాయి.

ప్రార్థనలతో పాటు పేదలకు సహాయం, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ వంటి సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా కూడా చర్చి సేవలందిస్తోంది. ముగింపు సభకు భారీ సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించారు. ఈ మహోత్సవ ముగింపు సభకు విశ్వాసులంతా హాజరై దైవాశీస్సులు పొందాలని చర్చి పాస్టర్ సిస్టర్ షారోన్ ప్రవీణ్ కోరారు.



## లాభాల ప్రకటన పై పెదవి విరుపు

### -అసంతృప్తిలో కార్మికులు

కాసిపేట, అక్టోబర్ 14(మనంన్యూస్)శ్రమించి సాధించిన లాభాలను తక్కువ చూపెట్టి, అన్యాయం చేశారని కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తుంటే,గుర్తింపు సంగం సైతం వచ్చిన లాభను తగ్గించి, ఏకపక్ష నిర్ణయాలతో ప్రకటించారని ఆరోపణలు వినిపిస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి కంపెనీ సాధించిన లాభాలు రూ, 1750 కోట్లు, వాటిలో నుండి 34 శాతం వాటా గా రూ, 595 కోట్లు కార్మికులకు పంపిణి చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించిన విషయం తెలిసిందే.ఇవి గత ఏడాది కంటే తక్కువ అని, వాటా శాతం సైతం పెంచలేదని వారంటున్నారు.2024-25 లో రూ, 6 394 కోట్లు లాభాలు అర్జించగా, కంపెనీ విస్తరణ కోసం పేరుతో రూ, 4 034 కోట్లు మినహాయించి, రూ, 2 360 కోట్లు వాస్తవం లాభాలు గా ప్రకటించి, వాటిలో 34 శాతం కార్మికుల వాటా గా రూ, 819కోట్లు కార్మికులకు పంపిణి చేశారు. దాంతో మెరుగైన బోనస్ అందివచ్చిందని అంటున్నారు. ఈ దఫా వాటా చెల్లింపులు శాతం పెంచక పోగా, రూ, 1750కోట్లుగా లాభాలను చూపుతూ, గత ఏడాది మాదిరె 34 శాతం రూ, 595కోట్లు వెజ్బోర్డ్ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులకు అందించనున్నారని అంటున్నారు. అయితే ప్రకటించిన లాభాల్లో స్పష్టత ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రెండేండ్ల కాలంలో, కంపెనీ అభివృద్ధి,విస్తరణ పేరున రూ, 6 323కోట్లు కోతలు చేసిన ప్రభుత్వం, ఈ ఏడాది లాభాల్లో కోతలు విధించారా... లేదా... చేస్తే ఎంత మొత్తం అనేది వివరించలేదని కార్మికులు అంటున్నారు. మొత్తంగా గత ఏడాది రూ, 819 కోట్లు పంపిణి చేయగా, ఈ ఏడాది రూ,595కోట్లు గా ప్రకటించడం,రెండింటి మధ్య వ్యత్యాసం రూ, 224 కోట్లు గా ఉందని,దాంతో ఈ సంవత్సరం గత ఏడాది కంటే తక్కువగా బోనస్ అందిరానుందని కార్మికులు అంటున్నారు. యిదే సందర్భంగా పలు కార్మిక సంఘాలు, కార్మిక సంఘాలను సంప్రదించకుండా,సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా లాభాలను ప్రభుత్వం ప్రకటించడం పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశానికి హాజరైన వొడితల ప్రణవ్

హుజురాబాద్, అక్టోబర్ 14 (మనం న్యూస్): అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తూ వారికి ఆర్థిక భరోసా అందించి సొంతింటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 29 వార్డులో బుధవారం ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నో ఏళ్లుగా నిర్మించుకోవాలనుకున్న సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం నేరవేర్చిందని, ప్రభుత్వానికి, ఇంచార్జి ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు లబ్ధిదారులు తెలిపారు. రెండవ విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు త్వరలో మంజూరు చేస్తామని ప్రణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, స్థానిక కౌన్సిలర్ మొగిలి, కౌన్సిలర్లు,



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

**- అడిషనల్ కలెక్టర్ రాములు**

హాజీపూర్ అక్టోబర్ 14: రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అడిషనల్ కలెక్టర్ రాములు అన్నారు. ఈ మేరకు మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోగల హాజీపూర్ రెవెన్యూ మండలం చందనాపూర్ భూ రికార్డుల రీ సర్వే ప్రక్రియ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సును గుడిపేట డివిజన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ రాములు, తహసీల్దార్ పుష్పలత, ఏడీ శ్రీనివాస్, 17 వ డివిజన్ కార్పొరేటర్ లగిశెట్టి రాజయ్య లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధికారులు రీ సర్వే ఉద్దేశ్యం, చేపట్టే దశలు, భూ హద్దుల నిర్ధారణ, రికార్డుల పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాలను గ్రామస్థులకు వివరించారు. రీ సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పాత రికార్డులను నవీకరించడంతో పాటు భూ యజమానులకు స్పష్టమైన హక్కు వివరాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాములు మాట్లాడుతూ.. సర్వే సమయంలో భూ యజమానులు తమ భూములకు




సంబంధించిన పట్టాదారు పాస్ బుక్ రిజిస్ట్రేషన్ పత్రాలు, వారసత్వ ధ్రువపత్రాలు, ఆధార్ తదితర అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, సర్వే బృందాలు గ్రామంలో పర్యటించే సమయంలో భూ యజమానులు తప్పనిసరిగా హాజరై తమ భూముల హద్దులను చూపించాలని, పొరుగు భూ యజమానులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అతీష్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ మంగ,సర్వేయర్ ఆశిష్,రైతులు పాల్గొన్నారు.

# అదాని కంపెనీచే బోర్‌వెల్ ఏర్పాటు




కాసిపేట, అక్టోబర్ 14(మనంన్యూస్)కాసిపేట మండలం దేవాపూర్ ఒరియంట్ అదాని సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆదివాసి గ్రామాల్లో తాగు నీటి సమస్య పరిష్కారం కోసం చేతి పంపులు ఏర్పాటు పనులు ప్రారంభించారు. బుధవారం అదాని పౌండేషన్ ఆధ్వర్యంలో, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో దేవాపూర్ లో నాలుగు, గట్రావ్ పల్లి లో ఒకటి, మద్దిమాడ గ్రామంలో ఒకటి బోర్ వెల్ ఏర్పాటు చేయనున్నట్టు కంపెనీ అధికారులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిడాం రాందాస్, కంపెనీ అధికారులు, పంచాయతి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పగలు, రాత్రి తేడా లేకుండా 3 ఫేజ్ కరెంట్ సరఫరా చేయాలి

నెన్నెల, అక్టోబర్ 14 (మనం న్యూస్): పంటలు చేతికి వచ్చే కీలక సమయంలో రైతులకు పగలు, రాత్రి తేడా లేకుండా నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని బీజేపీ నెన్నెల మండల అధ్యక్షుడు అంగలి శేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం పార్టీ నాయకులతో కలిసి విద్యుత్ శాఖ ఏఈ రాజన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగలి శేఖర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం పత్తి తదితర పంటలు పూత, కాత దశలో ఉన్నాయని, ఈ సమయంలో పంటలకు తగినంత నీరు అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రైతులకు రోజుకు కనీసం 15 నుంచి 20 గంటల పాటు విద్యుత్ అవసరమవుతోందని తెలిపారు. అయితే పగటిపూట విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతుండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు నీరు అందించాల్సిన కీలక సమయంలో విద్యుత్ కోతలు విధించడం వల్ల దిగుబడులపై ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు విద్యుత్



సమస్యలు మరింత భారంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు రైతుల సమస్యలను గుర్తించి పగలు, రాత్రి వేళల్లో నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సకాలంలో నీరందించి పంటలను కాపాడేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రెడ్డి పరివార్ బతుకమ్మ సంబరాలు



మంచిర్యాల, అక్టోబర్ 14 (మనం న్యూస్) : రెడ్డి పరివార్ వెల్ఫేర్ సొసైటీ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాల కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా నలుమూల నుండి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడానికి మహిళా మణులు భారీగా తరలివచ్చారు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఆడిపాడుతూ సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్లో ఏర్పాటుచేసిన ఈ సంబరాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెడ్డి జేఏసీ చైర్మన్ కర్ణ కంటి మంజుల రెడ్డి పాల్గొని స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రెడ్డి మహిళలు జిల్లాలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూ తమ ఐక్యతను చాటుతూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని దీంతోపాటు పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న సందర్భంగా వారికి హార్థిక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి పరివార్ మహిళా వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు గోనె మణిమాల, మంచిర్యాల పట్టణ అధ్యక్షురాలు స్వరూప రాణి రెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు.

# సమగ్ర భూసర్వేతోనే శాశ్వత పరిష్కారం




జైపూర్, అక్టోబర్ 14 (మనం న్యూస్): భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం సమగ్ర భూసర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోందని జైపూర్ తహసీల్దార్ వనజ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బెజ్జల గ్రామ పంచాయతీ పరిధిలోని మద్దులపల్లిలో సమగ్ర భూసర్వేపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భవిష్యత్తులో భూ వివాదాలకు ఏమాత్రం తావులేకుండా పక్కాగా, కచ్చితమైన భూ రికార్డులను రూపొందించడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ సర్వే విజయవంతం కావడానికి ప్రతి రైతు భాగస్వామ్యం తప్పనిసరి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీపతి బాపూరావు, బెజ్జల గ్రామ సర్పంచ్ శ్రావంతి - రాజనర్సు, నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు, మండల సర్వేయర్లతో పాటు రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లిం మహిళలకు ఉచిత కుట్లు మిషన్ల పంపిణీ

వేమనపల్లి,అక్టోబర్ 14, (మనం న్యూస్ ) : ముస్లిం మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత ఉచిత కుట్టుమిషన్లను బుధవారం నీల్వాయి గ్రామపంచాయతీలో సర్పంచ్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి మధు, మాజీ జెడ్పిటిసి సభ్యులు సంతోష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉప్పులపు సాయి కృష్ణ, ఆవుల మారి పున్నం,కొట్రంగి శ్రీనివాస్ మడె శ్రీనివాస్, దుర్గం భాగ్యలక్ష్మి తిరుపతి, కొండి మానస శ్రీకాంత్, మాజీ ఎంపీపీలు ఆకుల లింగాగౌడ్, కుర్రు వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ ఒడిలా రాజన్న నాయకుడు తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణలో నిర్లక్ష్యం వహించవద్దు




జైపూర్, అక్టోబర్ 14 (మనం న్యూస్):పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించే ప్రతి అధికారి, సిబ్బంది నేరాల నియంత్రణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉద్ఘాటించారు. బుధవారం ఆయన జైపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పరిసరాలు, రికార్డుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... రౌడీషీటర్లు, ఇతర నేరస్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, స్టేషన్‌లో '5ఎ మేనేజ్‌మెంట్' విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సిబ్బంది అందరూ సీసీటీఎన్ఎస్ సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి పట్టు సాధించాలని, ప్రజలు తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు 'బ్లాక్ స్పాట్'లను గుర్తించి రహదారి సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ లేకపోవడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఏసీపీ ఆర్. వెంకటేశ్వర్లు, సీఐ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానాల అభివృద్ధికి నూతన పాలకవర్గాలు కృషి చేయాలి

**- పలు దేవాలయాల చైర్మన్లు,డైరెక్టర్లకు ఘన సత్కారం**

**-సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని అక్టోబర్14 (మనం న్యూస్) మంథని పట్టణంలోని పలు దేవస్థానాలకు నూతనంగా చైర్మన్లుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వారిని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌతమేశ్వర దేవస్థానం చైర్మన్ గుండా రాజు, మహాలక్ష్మిఆలయ చైర్మన్ కనుకుంట్ల బాపు,రేణుక ఎల్లమ్మ దేవాలయ చైర్మన్ తాటి బాలయ్య,శ్రీ లక్ష్మీనారాయణ టెంపుల్ చైర్మన్ వంగల తిరుమలేష్ ల ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే ఆయా దేవస్థానాల నూతన పాలకవర్గ సభ్యులు, డైరెక్టర్లను కూడా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ,ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుల సహకారంతో దేవస్థానాల అభివృద్ధికి నూతన పాలకవర్గాలు సమష్టిగా కృషి చేయాలని అన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పాలకవర్గాలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దేవస్థానాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని కొత్త శ్రీనివాస్ తెలిపారు.



## మంథనిలోని పలు దేవాలయ చైర్మన్ల ప్రమాణ స్వీకారోత్సవాలు



మంథని అక్టోబర్14 (మనం న్యూస్)రాష్ట్ర ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబుల ఆదేశాల మేరకు మంథని పట్టణంలో శ్రీ మహాలక్ష్మి ఆలయ చైర్మన్ గా కనుకుంట్ల బాపు,శ్రీ గౌతమేశ్వర ఆలయ చైర్మన్ గా గుండారాజు,శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ గా తాటి బాలయ్య,శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ చైర్మన్ గా వంగల తిరుమలేష్, దేవాలయాల డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ వోడ్నల శ్రీనివాస్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఐలి. ప్రసాద్,రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కమిటీ మెంబర్ శశిభూషణ్ కాచే, చైర్మన్లు గుండా రాజు, కనుకుట్ల బాపు,వంగల తిరుమలేశ్, డైరెక్టర్ సామ్రాట్ మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం చేసిన దేవాలయ కమిటీల చైర్మన్లు అందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరినీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి. దుద్దిల్లశ్రీధర్ బాబు ఈ ప్రాంత దేవాలయల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. మంథని వేదాలకు నిలయంగా పేరుగాంచిందని, ఈ ప్రాంతంలో అనేక దేవాలయాలు, పుణ్యక్షేత్రలకు నిలయంగా ఉందన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి లక్షలాది మంది భక్తులు తరలివస్తారని,వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయాల్లో అన్ని వసతులను కల్పించాలని పాలకవర్గ సభ్యులందరూ సమన్యాయంతో పనిచేసుకుంటూ ముందుకెళ్లాలని వారు సూచించారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, గోదావరి వద్ద పుష్కర ఘాట్ల పనులు శరవేగంగా సాగుతున్నాయని, అతిపెద్ద ఘాటును నిర్మిస్తున్నారన్నారు. గోదావరి పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతుందన్నారు. దేవాలయాల్లో ప్లాస్టిక్ నిషేధం చేయాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సహిందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో వెలిచాల రాజేందర్‌రావు భేటీ



కరీంనగర్ అక్టోబర్ 14(మనం బ్యూరో )..కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ఢిల్లీలో బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను, ఉత్తరప్రదేశ్ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సహరాన్ పూర్ లోక్‌సభ సభ్యుడు ఇమ్రాన్ మసూద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి అనుసరిస్తున్న కార్యాచరణ గురించి మల్లికార్జున ఖర్గే కు రాజేందర్‌రావు వివరించారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం క్షేత్రస్థాయిలో చేపట్టిన కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ నిర్వహించిన అంశాల గురించి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు వివరించారు. అదేవిధంగా కరీంనగర్ నియోజకవర్గ పరిధిలో అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించేందుకు కృషి చేశానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు.

**పార్టీ శ్రేణులకు నిరంతరం అందుబాటులో..**

కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని రాజేందర్‌రావు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు.

**ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు..**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన పేదలకు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాజేందర్‌రావు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నామని మల్లికార్జున ఖర్గేకు వివరించారు. కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో కరీంనగర్ నియోజకవర్గంలో మరింత కష్టపడి పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతతో పాటు రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఏఐసీసీ అధ్యక్షుడు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచనలు చేశారని రాజేందర్ రావు తెలిపారు.

## నాగారం గ్రామంలో భూముల రీ సర్వే



వేమనపల్లి, అక్టోబర్ 14, (మనం న్యూస్ ) : మండలంలోని నాగారం గ్రామపంచాయతీ లో బుధవారం రెవెన్యూ భూముల రీ సర్వే ప్రక్రియకు సంబంధించిన గ్రామసభ సర్పంచ్ ముక్కల్ల శ్రీలత అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ సభలో తాసిల్దార్ సాయికృష్ణ హాజరై మాట్లాడారు రిసర్వే ప్రక్రియలో భాగంగా భూముల సరిహద్దులు రెవెన్యూ రికార్డులకు సంబంధించిన రైతులకు క్లుప్తంగా వివరించారు. రీ సర్వేకు రైతులు సహకరించాలని, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కలిక్, ఉపసర్పంచ్ చిడం సమ్మక్క, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువత సృజనాత్మక రంగంలో ముందుకు రావాలి




మంథని,అక్టోబర్14 (మనం న్యూస్) యువత సృజనాత్మక రంగంలో ముందుకు రావాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ పిలుపునిచ్చారు. మంథని ప్రెస్ క్లబ్ లో మంగళవారం మంథని ప్రాంతానికి చెందిన ప్రాయకరావు సతీష్ కుమార్ అలియాస్ చిన్న రూపొందించిన "అనుకోని పరిచయం"ఏఐ షార్ట్ ఫిల్మ్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ యువత కొత్త ఆలోచనలతో ముందుకు రావాలన్నారు.మంథని ప్రాంతానికి చెందిన ప్రాయకరావు సతీష్ కుమార్ అలియాస్ చిన్న ఏఐ టెక్నాలజీతో షార్ట్ ఫిల్మ్ రూపొందించడం అభినందనీయమన్నారు.య-ువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రెస్ క్లబ్ తరపున ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బర్ల సంపత్,ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య,కోశాధికారి తగరంరాజు సీనియర్ జర్నలిస్టులు కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, లక్కాకుల నాగరాజు తోపాటు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## నేడు దసరా అడ్వాన్స్.. రేపు లాభాల్లో వాటా

కాసిపేట, అక్టోబర్ 14(మనంన్యూస్) : సింగరేణి కార్మికులకు యాజమాన్యం శుభవార్త ప్రకటించింది.కార్మిక కుటుంబాలు గొప్పగా జరుపుకునే దసరా పండుగ కు ముందు కంపెనీ అందించే అడ్వాన్స్, లాభాల్లో వాటా చెల్లింపులపై నిర్ణయం తీసుకోవడం పట్ల కార్మికుల నుండి హర్షం వ్యక్తం అవుతున్నది. అయితే వడ్డీ లేని రుణం (అడ్వాన్స్ ) రూ, 25 వేలు కార్మికులకు గురువారం అందిస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించగా, లాభాల్లో వాటా శాతం శుక్రవారం చెల్లింపులు చేయనున్నట్టు వెల్లడించింది. సింగరేణి కంపెనీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సాధించిన లాభాల్లో నుండి కార్మికుల వాటా శాతం బోనస్ ఈ నెల 16న కార్మికుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో జమ చేయనుంది. ఈ మేరకు యాజమాన్యం నిర్ణయం తీసుకుని, ఉత్తర్వులు జారీ చేసినట్టు కార్మిక సంఘాలు అంటున్నాయి. మంగవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి ఆర్జించిన రూ, 1754 కోట్లు లాభాలను, అందులో నుండి కార్మికుల కు 34 శాతం వాటా గా రూ, 596కోట్లు చెల్లింపులు చేయనున్నామని ప్రకటించిన సంగతి తెలిసిందే. కంపెనీలో దాదాపు 39 వేల మంది వేజ్ బోర్డ్ కార్మికులు, సుమారు 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు దసరా కానుకగా బోనస్ రూపేణా నగదు అందిరానున్నాయి.అయితే కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ, 5 500 లు, అదే విదంగా కంపెనీ కార్మికులకు ఒక్కొక్కరికి రూ, 1.53 లక్షల కు పైగా అందిరానున్నాయని యాజమాన్యం స్పష్టం చేసింది.

## మంథని నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా మెరుగుపరచాలని వినతి పత్రం అందజేసిన విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశిభూషణ్ కాచే



మంథని అక్టోబర్14 (మనం న్యూస్) : హనుమకొండలో టిజీ ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండి వరుణ్ రెడ్డిని బుధవారం మంథని నియోజకవర్గంలో విద్యుత్తు సరఫరాను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యుత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నియంత్రణ మండలి సభ్యులు శశి భూషణ్ కాచే వినతి పత్రం అందజేశారు. రైతాంగ పరిస్థితిని ఆయనకు వివరంగా వివరించడంతో సీఎండీ వెంటనే స్పందించి అదనంగా విద్యుత్తు సరఫరా చేసి పంటలను కాపాడుతానని హామీ ఇచ్చారు,రాష్ట్రఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నిరంతరశీ సూచనలు చేస్తున్నారని, సిఎండి వరుణ్ రెడ్డి తెలిపారన్నారు. ఆయన వెంట మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న తదితరులు ఉన్నారు.

## వేములవాడలో శుక్రవారం రోజున సద్దుల సంబరం

**-కలెక్టర్, ఎస్పీలకు కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్మన్ ఆహ్వానం**



వేములవాడ,అక్టోబర్ 14 (మనం న్యూస్):వేములవాడ పట్టణంలో శుక్రవారం రోజున సాయంత్రం మూలవాగు బతుకమ్మ తెప్ప వద్ద అత్యంత వైభవంగా నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకలకు విచ్చేయాల్సిందిగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, అడిషనల్ కలెక్టర్ నగేష్ లను కలెక్టరేట్ లో పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ లోకేష్ లతో కలసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రాలు అందజేశారు.రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగ సంబరాలు సాగడం ఆనవాయితీ కాగా, రాజరాజేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రమైన వేములవాడలో మాత్రం ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ వేడుకను జరుపుకోవడం ఇక్కడి తరతరాల ఆధ్యాత్మిక విశిష్టత అని ఈ సందర్భంగా కలెక్టర్‌కు చైర్మన్ వివరించారు. మూలవాగు వద్ద జరిగే పూల సంబరాలకు వేలాది మంది భక్తులు, మహిళలు విచ్చేసే అవకాశం ఉండటంతో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్య నిర్వహణతో పాటు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ లోకేష్‌లతో పాటు గౌరవ కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ, ఏల శ్రీనివాస్, తోటరాజు, కొండ రాజశేఖర్, సంతోష కరుణాకర్, రామతీర్థపు కృష్ణవేణి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సింహ గర్జన బహిరంగ సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

మంథని అక్టోబర్14 (మనం న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బుధవారం మంథని ప్రధాన అంబేద్కర్ చౌక్ నుంచి రామగుండం పారిశ్రామిక ప్రాంతం గోదావరిఖనిలో జరిగే సింహగర్జన భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వివిధ వాహనాల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు, ఆనందోత్సవాల మధ్య తరలి వెళ్లారు.



# తెలంగాణ జనసమితి పార్టీ ప్రధాన కార్యదర్శిగా న్యాయవాది కంతి మోహన్ రెడ్డి

**-సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరకు ఆయన ప్రయాణం**



మెట్‌పల్లి అక్టోబర్ 14 (మనం న్యూస్) తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధా న కార్యదర్శిగా న్యాయవాది కంతి మో హన్ రెడ్డిని నియమిస్తున్నట్టు ఆ పార్టీ వ్యవస్థాపక అధినేత ప్రొఫెసర్ కోదండ రాం ప్రకటించారు. 2026–28 సంవత్స రం వరకు కొనసాగే పార్టీ నూతన కార్య వర్గాన్ని ఆయన గత మంగళ వారం హై దరాబాద్ లోని పార్టీ కార్యాలయం లో ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ, గత కొన్ని సం వత్సరాలుగా పార్టీ అభివృద్ధికి మోహన్ రెడ్డి చేసిన సేవల్ని గుర్తించి ఈ నియామ కం చేపట్టినట్టు ఆయన తెలిపారు. నేటి నుండి రాష్ట్ర స్థాయిలో ఆయన సేవల్ని వినియోగించుకుంటామన్నారు. తెలంగా ణ జనసమితి పార్టీ సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరకు ఆయన ప్రయాణం. కంతి మోహన్ రెడ్డి 2018 సంవత్సరంలో అప్పటి టీఆరెస్ పార్టీ వీడి, టిజెయస్ లో చేరారు. అనం తరం ఆయన సేవల్ని గుర్తించిన ప్రొఫెసర్ కోదండరాం కోరుట్ల నియోజకవర్గం ఇం చార్జ్‌గా నియమించారు. అనంతరం ఆది లాబాద్ ఉమ్మడి జిల్లా పార్టీ ఇంచార్జ్‌గా కూడా మోహన్ రెడ్డి పనిచేసారు. 2018 మరియు 2023 లో జరిగిన సాధారణ ఎ న్నికల్లో ఆయన కాంగ్రె స్, టిజెయస్ పొ త్తులోభాగంగా, కోరుట్ల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టికెట్‌ఆశించారు. 2024 లో పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు గా మోహన్ రెడ్డి నియామకయ్యారు. తా జాగా ఆయన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా నియామకం అయ్యారు. ఆయన

రాజకీయ ప్రస్థానం మెట్ పల్లి డి విజన్ లోని ఇబ్రహీంపట్నం లో జన్మించిన మో హన్ రెడ్డి, 1997 లో లా పూర్తిచేసి, మెట్ పల్లి కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రా రంభించారు. అనతికాలంలోనే బార్ అ సోసియేషన్ కార్యదర్శిగా, ఉపాధ్యక్షు లుగా పనిచేసిన ఆయన పోటీచేసిన నాలుగు సార్లు మెట్ పల్లి బార్ అసోసి యేషన్‌అధ్యక్షులుగావిజయంసాధించా రు. కేవలం 18 ఏళ్ల వయసులోనే యూ త్ కాంగ్రెస్ లో చేరిన ఆయన, కేవలం 21 ఏళ్ల వయ స్సులోనే సింగిల్ విండో ఎన్ని కల్లో పోటి చేసి రాజకీయ ఆరాంగేట్రం చే సారు. 2001లోఇబ్రహీంపట్నం ఎంపిటీ సిగా కాంగ్రెస్ టికెట్ నుండి పోటి చేసిన ఆయన కేవలం ఒక్క ఓటుతో ఓడిపో యి, ఎంపిపి అవకాశాన్ని చేజర్చుకున్నా రు. అదే సంవత్సరం ఇబ్రహీంపట్నం మే జర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కూ డా పోటి చేసి కేవలం 23 ఓట్లతో ఓడిపో యారు. 2006 లో కూడా ఇబ్రహీంపట్నం జెడ్పీటీసిగా కేవలం 211 ఓట్లతోమరోసా రి ఓడిపోయారు. అనంతరం అదే సంవ త్సరం ఇబ్రహీంపట్నంసర్పంచ్ గా పోటి చేసి 2011 వరకు గ్రా మానికి సేవలు అం దించారు. 20 08 నుండి ప్రత్యేక తెలం గాణ ఉద్యమం లో పాల్గొని,అనేకపోలీస్ కేసులు ఎదుర్కొని, టీఆరెస్ లో చేరిన ఆ యన,అనంతరం టీఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్లవిద్యాసాగర్ రావు తో విభే ధించి, చివరికి 2018 లో ప్రొఫెసర్ కోదం డరాం సిద్ధాంతలకి ఆకర్షితులయి తెలం గాణ జనసమితిపార్టీలోచేరారు

# అరికెల్ల దుర్గయ్య కుటుంబాన్ని పరామర్శించిన నాతరి స్వామి



బెల్లంపల్లి, అక్టోబర్ 14, (మనం న్యూస్ ) : బెల్లంపల్లి పట్టణంలోని ప్రముఖ హోటల్ వ్యాపారవేత్త అరికిల్ల దుర్గయ్య ఉమా భవన్ హోటల్ ప్రొప్రైటర్ అకాల మరణం చెందడంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతరి స్వామి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో హోటల్ యూనియన్ అధ్యక్షుడు రేగుంట్ల రాజలింగు, నాయకులు బండి లక్ష్మణ్ ఉస్మాన్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా విలేఖరులమని బెదిరింపులు

జైపూర్, అక్టోబర్ 14 (మనం న్యూస్):జైపూర్ మండలంలోని వేలాల సమీపంలో పత్రికా విలేఖరులమంటూ కొందరు వ్యక్తులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు వస్తున్న ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. సోమవారం ఓ రాజకీయ పార్టీ కార్యక్రమం నిమిత్తం ఆటోలో మద్యం తీసుకెళ్తుండగా వాహనాన్ని అడ్డుకున్న కొందరు, తాము పత్రికా ప్రతినిధులమని చెబుతూ ఫొటోలు తీశారు. తమకు అడిగినంత మొత్తం ఇస్తేనే ఆ ఫొటోలు తొలగిస్తామని, లేదంటే పత్రికల్లో వార్తలు రాయించి కేసులు అయ్యేలా చేస్తామని బెదిరింపులకు గురిచేసి డబ్బులు గుంజినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ దందాలో సుమారు ఆరుగురి ప్రమేయం ఉన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుండగా, అధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసి, జర్నలిజం ముసుగులో బెదిరింపులకు దిగుతున్న ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# దుర్గా యూత్ యకిన్ పూర్ ఆధ్వర్యంలో నేడు మహా అన్న ప్రసాద వితరణ

**-కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు దుర్గ యూత్ సభ్యుల విజ్ఞప్తి**

కోరుట్ల అక్టోబర్ 14 (మనం న్యూస్) : కోరుట్ల మున్సిపల్ పరిధి 6వ వార్డు యకిన్ పూర్ గ్రామంలో నేడు శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ దుర్గా యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు జాగిలం కర్ణాకర్ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ నేతృత్వంలో కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి సంయుక్త నిర్వహణలో శ్రీ దుర్గా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ప్రాంగణంలో ప్రతినిత్యం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దుర్గా యూత్ కమిటీ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సంఘాల సభ్యులు పేర్కొన్నారు. గత అనేక ఏళ్లుగా గ్రామ ప్రజల, కుల సంఘాల సహకారంతో గ్రామంలో దుర్గామాత కార్యక్రమాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు దుర్గామాత కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతినిత్యం అర్చకుల వైదిక నిర్వహణలో మహిళల సమిష్టి కృషితో భవాని దీక్ష స్వాముల సహకారంతో అంగరంగ వైభవంగా దుర్గా నవరాత్రోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుర్గా యూత్ కమిటీ సభ్యులు నేటి అన్న ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇట్టి కార్యక్రమానికి సహకరిస్తున్న గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు వస్తువు పైన ధన రూపేన సహకరిస్తున్న వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# నెన్నెల మండల బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా నల్లి తిరుపతి

నెన్నెల, అక్టోబర్ 14 (మనం న్యూస్): నెన్నెల మండల భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా చిన్న వెంకటాపూర్ గ్రామానికి చెందిన నల్లి తిరుపతి నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం మంచిర్యాల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు శ్రీకృష్ణ దేవరాయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగునూరి వెంకటేశ్వర్ గౌడ్ చేతుల మీదుగా తిరుపతి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లి తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ఎస్సీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.



# కేటీఆర్ రాకతో తారాస్థాయికి గులాబీ జోష్

జైపూర్, అక్టోబర్ 14 (మనం న్యూస్):జైపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం వేదికగా బుధవారం అట్టహాసంగా నిర్వహించిన సింగరేణి కార్మిక గర్జన భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలివెళ్లాయి. సింగరేణి సంస్థను, కార్మికుల హక్కులను కాపాడుకోవడమే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ఈ పోరుబాట సభకు మండలంలోని పలు గ్రామాల నుండి గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రత్యేక వాహనాల్లో ఉత్సాహంగా పయనమయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాకతో శ్రేణుల్లో గులాబీ జోష్ తారాస్థాయికి చేరింది. దారి పొడవునా గులాబీ జెండాలు చేతబూని, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరారు. కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న పాలకుల తీరును ఎండగట్టేందుకు ఈ కార్మిక గర్జన సభను నిర్వహిస్తున్నట్లు స్థానిక మండల నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# వార్తలు రాస్తే.. లాకప్‌లో చిత్రహింసలా?

**జర్నలిస్టులపై 'థర్డ్ డిగ్రీ' ఉపయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**ఎస్ఐ శ్రీకాంత్‌తోపాటు బాధ్యులను వెంటనే సస్పెండ్ చేయాలి**

**స్వతంత్ర విచారణ జరిపి శాఖాపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి**

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ), కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్**



కరీంనగర్ రూరల్ అక్టోబర్ 14 (మనం న్యూస్)

గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ వ్యవహారశైలిపై వరుస కథనాలు ప్రచురించిన 'ఏక్ దమ్ న్యూస్' జర్నలిస్టులు సంపత్, ఎడిటర్ పొత్తూరి శేఖర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని, తీవ్రంగా కొట్టి, థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ), కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులపై ప్రతీకార చర్యలకు దిగడం, పోలీసు కస్టడీలో చిత్రహింసలకు గురిచేయడం అత్యంత హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐతోపాటు సంబంధిత పోలీసుల పాత్రపై స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

**వరుస కథనాల తర్వాత కేసులు.. అదుపులోకి తీసుకోవడం**

బాధితులు, కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం.. గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ ఆగడాలపై 'ఏక్ దమ్ న్యూస్' పత్రిక రెండు రోజులుగా వరుస కథనాలు ప్రచురించింది. ఆ కథనాల నేపథ్యంలో జర్నలిస్టులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. సోమవారం సాయంత్రం సుమారు 5 గంటలకు ఆన్‌లైన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైందని, అదే రోజు సాయంత్రం 7 గంటల ప్రాంతంలో కరీంనగర్‌లో సంపత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు. అరెస్టుకు ముందు తమకు నోటీసులు ఇవ్వలేదని బాధితులు ఆరోపించారు. అదే రాత్రి సుమారు 9.30 గంటలకు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం వద్ద ఉన్న ఎడిటర్ పొత్తూరి శేఖర్, ఆయన మిత్రుడు పీఈటీ శేఖర్‌ను పోలీసులు వాహనంలో తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చట్టబద్ధమైన అరెస్టు ప్రక్రియ గురించి స్పష్టత ఇవ్వకుండా తీసుకెళ్లిన తీరు కిడ్నాప్‌ను తలపించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గంభీరావుపేటకు తరలించే క్రమంలో కరీంనగర్ బైపాస్ రోడ్డులోని పద్మానగర్ వద్ద పీఈటీ శేఖర్‌ను వదిలిపెట్టి, ఇద్దరు జర్నలిస్టులను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

**వాహనంలోనే దాడి.. స్టేషన్లలో చిత్రహింసల ఆరోపణలు**

పోలీసు వాహనంలో తీసుకెళ్తున్న సమయంలోనే తమను అసభ్య పదజాలంతో దూషిస్తూ, బూట్లతో తన్ని, బెల్టులతో కొట్టారని బాధితులు ఆరోపించారు. గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌కు తరలించిన తర్వాత కూడా దాడులు కొనసాగాయని, అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటిగంట వరకు, ఆ తర్వాత కూడా వివిధ దశల్లో చిత్రహింసలకు గురిచేశారని తెలిపారు. లాఠీలు, బెల్టులు, రబ్బరు టైర్లతో విచక్షణారహితంగా కొట్టారని పేర్కొన్నారు. ఇద్దరినీ కోనరావుపేట పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి అక్కడ కూడా థర్డ్ డిగ్రీ ప్రయోగించి, తిరిగి గంభీరావుపేటకు తీసుకొచ్చారన్న ఆరోపణలు ఉన్నాయని శ్రీనివాస్ తెలిపారు. ఏ పోలీస్ స్టేషన్‌లో, ఎవరి సమక్షంలో, ఎవరి ఆదేశాలతో దాడులు జరిగాయన్న విషయాలను విచారణలో తేల్చాలని డిమాండ్ చేశారు.

**ఫోన్లు తీసుకోవడంతో.. కుటుంబానికి సమాచారం ఆలస్యం**

ముగ్గురి మొబైల్ ఫోన్లను పోలీసులు తీసుకోవడంతో వెంటనే ఎవరికీ సమాచారం అందించలేకపోయినట్లు పీఈటీ శేఖర్ తెలిపారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. పద్మానగర్‌లో వదిలిపెట్టిన తర్వాత ఆయన నడుచుకుంటూ రాత్రి సుమారు 11.30 గంటలకు ఇంటికి చేరుకుని, పొత్తూరి శేఖర్ భార్య ప్రశాంతి ఫోన్ నంబర్ తెలుసుకుని విషయం చెప్పినట్లు తెలిపారు. వెంటనే ప్రశాంతి డయల్ 100కు ఫోన్ చేసి తన భర్త ఆచూకీ కోసం సహాయం కోరారని పేర్కొన్నారు. సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా వాహనం కదలికలను పరిశీలించిన తర్వాత, రాత్రి సుమారు 2 గంటలకు గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఉన్నట్లు సమాచారం అందిందని తెలిపారు. దీంతో ఆమె హుటాహుటిన బయలుదేరి తెల్లవారుజామున సుమారు 3 గంటలకు గంభీరావుపేటకు చేరుకున్నారని వివరించారు. కుటుంబ సభ్యులు ఇలా అర్ధరాత్రి ఆచూకీ కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని శ్రీనివాస్ ప్రశ్నించారు.

**సీఐ పాత్రపైనా విచారణ జరపాలి**

మరుసటి రోజు ఎల్లారెడ్డిపేట సీఐ వెంకటేష్ కూడా బాధితులపై మరింత దాడికి సిద్ధమయ్యారన్న ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని శ్రీనివాస్ పేర్కొన్నారు. కొన్ని ఫోన్ కాల్స్ అనంతరం ఆయన ముందుకు వెళ్లలేదన్న కుటుంబ సభ్యుల వాదనతోపాటు, ఈ ఘటనలో ఆయన పాత్ర ఏమిటన్న విషయంపైనా విచారణ జరపాలని కోరారు. ప్రశాంతి ఆందోళనకు దిగిన తర్వాత కూడా జర్నలిస్టులను వివిధ ప్రాంతాలకు తిప్పి, రాత్రి సమయంలో సిరిసిల్లలో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారని పేర్కొన్నారు.

**న్యాయమూర్తికి బాధితుల వివరణ.. ఆసుపత్రిలో చికిత్స**

న్యాయమూర్తి ఎదుట హాజరైనప్పుడు పోలీసులు అదుపులోకి తీసుకున్నప్పటి నుంచి తమపై జరిగిన దాడులు, దూషణలు, చిత్రహింసలను ఇద్దరు జర్నలిస్టులు వివరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి పరిస్థితిని గమనించిన న్యాయమూర్తి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించి, సొంత పూచీకత్తుపై విడుదలకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. 21 రోజుల వ్యవధికి సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చినట్లు కూడా కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం అదే రాత్రి సుమారు 11 గంటలకు నడవలేని స్థితిలో కరీంనగర్‌లోని ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారని వివరించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నివేదిక తీసుకుని, అవసరమైన మెరుగైన వైద్యం అందించాలన్నారు. గాండ్ల శ్రీనివాస్ ఆసుపత్రి కి వెళ్లి వారిని కలిసి వివరాలు అడిగి తెలుకొని పరామర్శించారు.

**అరెస్టు రక్షణల అమలుపై సమాధానం చెప్పాలి**

అరెస్టు అవసరం లేని సందర్భాల్లో హాజరు నోటీసు ఇవ్వాలని సూచించే భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 35(3) ఈ కేసులో వర్తిస్తుందా, అరెస్టుకు అవసరమైన కారణాలు నమోదు చేశారా అన్న విషయాలను పరిశీలించాలని శ్రీనివాస్ కోరారు. సెక్షన్ 36 ప్రకారం అరెస్టు మెమో తదితర విధానాలు పాటించారా, సెక్షన్ 47 ప్రకారం అరెస్టు కారణాలు తెలియజేశారా, సెక్షన్ 48 ప్రకారం కుటుంబ సభ్యులు లేదా సూచించిన వ్యక్తికి సమాచారం అందించారా అన్న అంశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సెక్షన్ 53 ప్రకారం అరెస్టు అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి గాయాలను నమోదు చేశారా, సెక్షన్ 56 ప్రకారం కస్టడీలో ఉన్నవారి ఆరోగ్యం, భద్రతను కాపాడారా అన్న విషయాలు విచారణలో తేల్చాలన్నారు. కేసు నమోదైందన్న కారణంతో ఎవరినీ కొట్టే హక్కు పోలీసులకు లేదని స్పష్టం చేశారు.

**వర్తించే సెక్షన్ల కింద బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

వైద్య నివేదికలు, బాధితుల వాంగ్మూలాలు, ఇతర ఆధారాల ప్రకారం ఉద్దేశపూర్వకంగా గాయపరిచినట్లు తేలితే భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 115(2), తీవ్ర గాయాలైతే సెక్షన్ 117(2) వంటి వర్తించే నిబంధనల కింద చర్యలు తీసుకోవాలని కోరారు. నేరాన్ని ఒప్పించేందుకు లేదా నేరానికి సంబంధించిన



సమాచారం రాబట్టేందుకు గాయపరిచినట్లు తేలితే సెక్షన్ 120(1), తీవ్ర గాయాలైతే లి120(2)ను పరిశీలించాలని డిమాండ్ చేశారు. చట్టవిరుద్ధ నిర్బంధం నిర్ధారణైతే సెక్షన్ 127(2), నిర్బంధాన్ని లేదా నిర్బంధించిన ప్రదేశాన్ని ఉద్దేశపూర్వకంగా రహస్యంగా ఉంచినట్లు తేలితే లిలి127(6)లిను పరిశీలించాలని కోరారు. హాని కలిగించే ఉద్దేశంతో ప్రభుత్వ ఉద్యోగి చట్టాన్ని తెలిసి ఉల్లంఘించినట్లు నిర్ధారణైతే సెక్షన్ 198 కింద చర్యలను పరిశీలించాలని పేర్కొన్నారు. ఏ సెక్షన్లు వర్తిస్తాయన్నది ఆధారాలు, వైద్య నివేదికలు, స్వతంత్ర దర్యాప్తు ప్రకారం నిర్ణయించాలని స్పష్టం చేశారు.

**సాక్ష్యాలను భద్రపరచాలి.. బాధ్యులను సస్పెండ్ చేయాలి**

గంభీరావుపేట, కోనరావుపేట పోలీస్ స్టేషన్ల సీసీ కెమెరా రికార్డులు, అంబేద్కర్ స్టేడియం, పద్మానగర్ పరిసరాల దృశ్యాలు, పోలీసు వాహనాల ప్రయాణ వివరాలు, స్టేషన్ డైరీలు, అరెస్టు వెంమోలు, ఫోన్ల స్వాధీన రికార్డులు, డయల్ 100 కాల్ వివరాలు, వైద్య నివేదికలను వెంటనే భద్రపరచాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానికంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల ప్రభావానికి తావులేకుండా స్వతంత్ర ఉన్నతాధికారితో విచారణ జరిపించాలన్నారు. ప్రాథమిక ఆధారాల మేరకు ఎస్ఐ శ్రీకాంత్‌తోపాటు దాడుల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి, క్రిమినల్, శాఖాపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. జర్నలిస్టులపై నమోదైన కేసు ప్రతీకార చర్యలో భాగమా అన్న విషయాన్నీ స్వతంత్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. బాధితులకు, వారి కుటుంబాలకు రక్షణ కల్పించి, వైద్య ఖర్చులను ప్రభుత్వం భరించాలని కోరారు.

**స్పందించకుంటే ఆందోళన బాట**

"వార్తల్లో తప్పులుంటే వివరణ ఇవ్వొచ్చు.. ఆధారాలతో ఖండించొచ్చు.. చట్టబద్ధమైన మార్గంలో చర్యలు కోరొచ్చు. కానీ వార్తలు రాసిన జర్నలిస్టులను లాకప్‌లో కొట్టి గొంతు నొక్కాలని చూడటం సహించేది లేదు. చట్టాన్ని కాపాడాల్సినవారే చట్టాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలపై ప్రభుత్వం మౌనం వహించకూడదు. బాధ్యులపై చర్యలు తీసుకోకుంటే టీయూడబ్ల్యూజే (ఐజేయూ), కరీంనగర్ ఆధ్వర్యంలో ఆందోళన బాట పడతాం. బాధిత జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం" అని ఐజేయూ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ గాండ్ల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలగందుల రవీందర్ లు హెచ్చరించారు.

# జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ హేయమైన చర్య

**-చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్**

కరీంనగర్ రూరల్ అక్టోబర్ 14 (మనం న్యూస్)..రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన పేరుతో పూర్తిస్థాయిలో 'పోలీసుల రాజ్యం' నడుస్తోందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చివరికి సమాజంలో ప్రజల పక్షాన వాస్తవాలను వెలికితీసే జర్నలిస్టులు కూడా రేవంత్ సర్కారులో పోలీసుల బాధితులుగా మారడం రాష్ట్ర దుస్థితికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పోలీసుల అరాచకాలు, అక్రమాలకు సంబంధించిన వివరాలను ఆధారాలతో సహా వెలుగులోకి తెచ్చిన 'ఎక్దమ్ న్యూస్' పత్రికకు చెందిన రిపోర్టర్ లను రాత్రి వేళ కరీంనగర్లో అక్రమంగా నిర్బంధించి, గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌కు తరలించి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి చితకబాదడం అత్యంత హేయమైన చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన పత్రికా రంగాన్ని అణచివేసే ప్రయత్నం జరుగుతోందని దుయ్యబట్టారు. శేఖర్ అనే దళిత జర్నలిస్టు తలపై సదరు ఎస్సై బూటు కాలు పెట్టి, బూట్లు నాకించడం పోలీసుల అరాచకత్వానికి పరాకాష్ట అని, ఇది యావత్ దళిత సమాజానికి యావత్ జర్నలిజానికే కాకుండా మానవత్వానికే తీరని అవమానమని రవిశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఖాకీలు ఇంతలా బరితెగించి వ్యవహరించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరోక్ష అండదండలు ఉండడమే కారణమని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను పోలీసు బలగాలతో తొక్కేయాలని చూస్తోందని విమర్శించారు. దళిత జర్నలిస్టుపై అమానుషంగా దాడి చేసి, కక్షసాధింపు చర్యలకు పాల్పడిన గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్ పై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, సర్వీస్ నుంచి శాశ్వతంగా తొలగించాలని రవిశంకర్ డిమాండ్ చేశారు. బాధితులకు తక్షణ న్యాయం చేయని పక్షంలో జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

# ఓటరు జాబితాల ప్రత్యేక నమోదు కార్యక్రమం

**అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ అక్టోబర్ 14(మనం బ్యూరో )....భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 15, 16 తేదీల్లో ఓటరు జాబితాల ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఒక ప్రకటనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన పౌరులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, జాబితాలో వివరాలు తప్పుగా ఉన్నవారు సవరణలు చేయించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ స్థాయి అధికారులు ఈ రెండు రోజులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. కొత్తగా పేరు నమోదు, పేరు తొలగింపు, చిరునామా మార్పు, ఇతర వివరాల సవరణలకు సంబంధించి అవసరమైన దరఖాస్తులను సమర్పించవచ్చని పేర్కొన్నారు. ప్రత్యేక నమోదు కార్యక్రమంలో భాగంగా సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్లు కూడా పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. బి ఎల్ వో లు, బి ఎల్ ఏ ల సమక్షంలో ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, అవసరమైన సవరణలను గుర్తించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు. అర్హులైన వారెవరూ ఓటు హక్కుకు దూరం కాకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.

# దివ్యాంగ బాలుడికి ప్రత్యేక వినికిడి యంత్రం కోసం ఆర్థిక సహాయం



సిరిసిల్ల, అక్టోబర్ 14 (మనం ప్రతినిధి) : వినికిడి సమస్యతో బాధపడుతున్న దివ్యాంగ బాలుడికి ప్రత్యేక వినికిడి యంత్రం కోసం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ 75 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు.ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగ బాలుడు సాత్విక్ పుట్టుకతోనే వినికిడి సమస్యతో బాధపడుతున్నాడు. బాలుడికి మెరుగైన వినికిడి సామర్థ్యం కల్పించేందుకు ప్రత్యేక వినికిడి యంత్రం అవసరమని, ఆర్థిక పరిస్థితుల కారణంగా దానిని సమకూర్చుకోవడం కష్టంగా ఉందని కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ కు విన్నవించారు.దరఖాస్తుకు స్పందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బాలుడికి ప్రత్యేక వినికిడి యంత్రం కోసం 75 వేల రూపాయల చెక్కును అందించారు.చదువులో రాణించాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని బాలుడికి సూచించారు. చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.తమ సమస్యను స్పందించి, ఆర్థిక సహాయం అందించినందుకు ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్



నెన్నెల, అక్టోబర్14 (మనం న్యూస్ ):ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కొత్తూరు గ్రామ సర్పంచ్ తలండి రాజేశ్వరి పోచమల్లు ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ కానుక అందించారు. పండుగను పురస్కరించుకొని ఒక జత సౌండ్ బాక్సులు, యాంప్లిఫైర్లను కొనుగోలు చేసి అందజేశారు. గత సర్పంచ్ ఎన్నికల సమయంలో ఆడబిడ్డలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ కానుక అందించినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించకుండా వాటి అమలుకు కృషి చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధితోపాటు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంపై గ్రామ మహిళలు, ఆడబిడ్డలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయిని పోచం, కోయ కుల సంఘం గ్రామ అధ్యక్షుడు మడె లక్ష్మయ్య, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పత్తి సాగుతో అధిక దిగుబడులు

నెన్నెల, అక్టోబర్ 14 (మనం న్యూస్): అధిక సాంద్రత పత్తి సాగు విధానంతో రైతులు అధిక దిగుబడులు సాధించడంతో పాటు పత్తిని ఒకేసారి ఏరి పంట తీత పనులను సులభతరం చేసుకోవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ తెలిపారు. మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలో అధిక సాంద్రత పత్తి పంటను క్షేత్రస్థాయిలో సందర్శించి, రైతులకు క్షేత్ర పాఠశాల ద్వారా సాగు విధానాలపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ మాట్లాడుతూ.. అధిక సాంద్రత పత్తి సాగు విధానంపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టడం ద్వారా పంట దిగుబడులను పెంచుకోవడంతో పాటు పంట కోతకు అయ్యే ఖర్చును తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

**యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం**

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వర్షపాతం లోటు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని, వరి సాగుకు అధికంగా నీరు అవసరమయ్యే పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. మొక్కజొన్న, పెసర, శనగ, పొద్దుతిరుగుడు, మినుము, కంది, నువ్వులు, వేరుశనగ, జొన్న వంటి పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులు, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని నష్టాలను నివారించుకోవచ్చని పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావాలు, వాటి వల్ల వ్యవసాయ రంగంపై పడే ప్రభావం, రైతులకు అందించాల్సిన సూచనలపై భీమిని డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెన్నెల మండల వ్యవసాయ అధికారి పుప్పాల సృజన, వ్యవసాయ విస్తరణ అధికారి ధనలక్ష్మి, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# భద్రకాళి ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యుడిగా పేరాల శ్రీనివాసరావు



జమ్మికుంట, అక్టోబర్ 14 (మనం న్యూస్): వరంగల్ లోని ప్రసిద్ధ శ్రీ భద్రకాళి ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యుడిగా జమ్మికుంట పట్టణానికి చెందిన పేరాల శ్రీనివాసరావు నియామకమయ్యారు. ఈ సందర్భంగా పేరాల శ్రీనివాసరావు మాట్లాడుతూ... తనకు ఈ బాధ్యతను అప్పగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఆలయ పవిత్రతను కాపాడుతూ, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా సేవలందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.జమ్మికుంట పట్టణానికి చెందిన పేరాల శ్రీనివాసరావుకు భద్రకాళి ఆలయ కమిటీలో కీలక బాధ్యత లభించడంతో స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.

# బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన వొడితల ప్రణవ్



హుజురాబాద్, అక్టోబర్ 14 (మనం న్యూస్): పూలను ప్రకృతిగా భావించి పూజించే గొప్ప పండుగ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించి బతుకునిచ్చే పండుగ బతుకమ్మ అని, ఈ సారి సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లకు సంబంధించి మున్సిపల్ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని బతుకమ్మ సౌళ్లలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన బుధవారం స్వయంగా వెళ్లి పరిశీలించారు. బతుకమ్మ నిమజ్జన సమయంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత, లైటింగ్ పై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరాములపల్లిలో ఘనంగా మహా చండీయాగం, ప్రత్యేక పూజలు



ఇల్లందకుంట, అక్టోబర్ 14 (మనం న్యూస్): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో శ్రీ శివ రుద్ర ఆంజనేయ స్వామి ఆలయంలో అమ్మవారు మహా చండి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఎరుపు రంగు చీరతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మురళి శర్మ ఆధ్వర్యంలో మహా చండీయాగాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, మహా చండీయాగం సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుత్తికొండ రమ్య రవికుమార్, ఉప సర్పంచ్ ఇంగిలే లక్ష్మయ్య, ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రమేష్, భవానీ మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదుకు ప్రత్యేక శిబిరాలు

## ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహణ

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల, అక్టోబర్ 14 (మనం ప్రతినిధి) : రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 15.10.2026 (గురువారం), 16.10.2026 (శుక్రవారం) ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు.ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారు (అంటే జాబితాలో చేరని వారు) మొదటిసారి ఓటర్లుగా నమోదు చేసుకోవాలనుకునే యువకులు ఈ నిర్దేశిత కేంద్రాలను సందర్శించి, ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవడానికి 'ఫారం-6' ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పైన పేర్కొన్న రోజుల్లో సంబంధిత బీ ఎల్ ఓ లు బీ ఎల్ ఏ లు ఆయా నిర్దేశిత కేంద్రాలలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 15.10.2026 (గురువారం), 16.10.2026 (శుక్రవారం) ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు.

# రామడుగులో రామరాజ్యం త్వరలోనే వస్తుంది



రామడుగు అక్టోబర్ 14(మనం న్యూస్ )...స్థానిక రామడుగు మండల కేంద్రంలోని కురుమ సంఘం కురుమ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా దుర్గ మాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు కుంకుమార్చన అన్న ప్రసాదం కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ నగర మేయర్ కులగాని శ్రీనివాస్ గారు వచ్చి దుర్గామాతను దర్శించుకుని మాట్లాడారు. రామడుగు గడ్డ పై రామరాజ్యం త్వరలోనే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు రామడుగులో కాషాయ జెండా ఎగరడానికి కార్యకర్తలకు అండగా ఉంటానని ఎవరే పండుకుకు ఆటంకం కలిగించిన సహించనని తెలిపారు. హిందువులు సుఖ సంతోషాలతో అన్ని పండుగలు ఘనంగా జరుపుకోవాలని, చైతన్యం రావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మేకల ప్రభాకర్ కర్రే అనిల్, వన్నారం అక్షయ్, కారుపాకల నరేష్ పెద్ద ఎత్తున మహిళలు కుంకుమ అర్చన చేశారు రామడుగు కురుమ యువసేన యూత్ సభ్యులు, కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు

# తండ్రి శిక్షణ.. తనయుడి విజయం



జైపూర్, అక్టోబర్ 14 (మనం న్యూస్):జైపూర్‌కు చెందిన యువ బాక్సర్ పాదం సాహిత్ పటేల్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించి సత్తా చాటారు.హైదరాబాద్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-14 (36-38 కేజీల) విభాగంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించిన ఆయన.. పదునైన పంచ్‌లతో ప్రత్యర్థులను ఓడించి బంగారు పతకం కైవసం చేసుకున్నారు.సీఐఎస్ఎఫ్ జవాన్ పాదం మహేందర్ కుమారుడైన సాహిత్ పటేల్.. తండ్రి శిక్షణ, కోచ్‌లు అందించిన మెలకువలతో ఈ విజయం సాధించారు. ఈ నెల 23 నుంచి ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఆయన తెలంగాణ రాష్ట్రం తరఫున బరిలోకి దిగనున్నారు. జాతీయ స్థాయిలోనూ పతకం సాధించి జిల్లాకు మంచి పేరు తెస్తానని సాహిత్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రతిభావంతుడిని డీఈఓ చంద్రయ్య, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ యాకూబ్, బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు అభినందించారు.

# కోనరావుపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



మనం ,కోనరావుపేట : ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన మండల ప్రెస్ క్లబ్.రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఎన్నికల్లో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల ప్రెస్ క్లబ్ నూతన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఆంధ్రజ్యోతి విలేకరి రొక్కం దేవరెడ్డి, మండల అధ్యక్షులుగా ఆంధ్రప్రభ విలేకరి మల్యాల ప్రసాద్ ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులు: చీటి కల్యాణ్ రావు (వాస్తవం), దండు దేవేందర్ (మెట్రో న్యూస్), మందాల సంజీవ్ (విజయక్రాంతి), ప్రధాన కార్యదర్శి: దుంపేట నాగరాజ్ (భారత్ వార్త), సంయుక్త కార్యదర్శులు: గండి నరేష్ (దిశ పేపర్), సాసాల సురేష్ (మైత్రీ న్యూస్), కోశాధికారి: మిర్యాల కిషన్ (ప్రజా జ్యోతి), ముఖ్య సలహాదారులు: దప్పుల కరుణాకర్ (ప్రజానావ), జొన్నల రాజేందర్ (వార్త పత్రిక), కార్యవర్గ సభ్యులు: తడక శ్రీనివాస్ (సాక్షి), మంగళగిరి శ్రీనివాస్ (ఉదయం), సాసర్ల గంగాధర్ (నమస్తే తెలంగాణ), తాళ్లపెల్లి దిలీప్ (ఎ6 న్యూస్), యెల్ల శ్రీనివాస్ (మన తెలంగాణ), అన్నబోయిని సురేష్ (సిటీ న్యూస్), దప్పుల నరేష్ (విజన్ ఆంధ్రా) కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.